# మనం
## నల్లగొండ
సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

ఆదివారం | 05 నవంబర్ | 2023 | పేజీలు: 10




## జర్నలిస్టుల హెల్త్ కార్డుతో మోకాలు శస్త్ర చికిత్స



**సూర్యాపేట టౌన్ నవంబర్ 04 మనం న్యూస్:** ప్రభుత్వం జర్నలిస్టులకు అందించిన హెల్త్ కార్డుతో పలువురికి మోకాళ్ల మార్పిడి శస్త్ర చికిత్సను విజయవంతంగా పూర్తి చేశామని హెల్తీలీపై ఆసుపత్రి వ్యవస్థపాక చైర్మన్ మతకాల చలపతి రావు శనివారం ఒక ప్రకటనలోతెలిపారు. ఈ సందర్భంగా నూతన్‌కల్ మండలం ఎర్రపహాడ్ గ్రామానికి చెందిన లింగాల నారాయణ కూమారుడు సాయికి జర్నలిస్టు హెల్త్ కార్డు ద్వారా శస్త్ర చికిత్స చేశామని, సూర్యాపేట కుడకుడ నివాసి విజయ్ బైక్ ప్రమాదంలో ఎడమ మోకాలులో లిగమెంట్ కండర నరం తెగిపోవడంతో ఆర్తోస్కోపీ ద్వారా కీ హోల్ సర్జరీ చేసి వేరే కండరాన్ని వినియోగించి శస్త్ర చికిత్స, చివ్వేంల మండలం రాజానాయక్‌తండాకు చెందిన భూక్య సరోజ కుడి మోకాలు పూర్తిగా అరిగి పోవడంతో ఓ ప్రయివేటు హెల్త్ ఇన్సురెన్స్‌తో శస్త్ర చికిత్సతో విజయవంతంగా మోకాలి ఆపరేషన్‌ను పూర్తి చేశామని పేర్కొన్నారు. ఈ సదుపాయాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## తెలంగాణలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే

- నల్గొండ ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి
- ఎంపీ ఉత్తమ్ సమక్షంలో భారీ చేరికలు





**హుజూర్‌నగర్/మేళ్ళచెర్వు,నవంబర్4, మనంన్యూస్:** ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు మోసపోయారని వచ్చే ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌కు తగిన గుణపాఠం చెప్పాలని, తెలంగాణలో అధికారంలోకి కాంగ్రెస్ పార్టీ వస్తుందని నల్గొండ ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. హుజూర్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని హుజూర్‌నగర్, మేళ్ళచెర్వుత మండలాల పరిధిలో బీఆర్‌ఎస్ పార్టీకి చెందిన సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ముఖ్యనాయకులు, కార్యకర్తలు వారి అనుచరులతో కలిసి శనివారం ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారందరికి కండువాలు కప్పిన అనంతరం ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ..... తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని సీఎం కేసీఆర్ అబద్దపు ఆచరణ కానీ హామీలను ప్రజలు నమ్మరన్నారు. హుజూర్‌నగర్, కోదాడ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ భారీ మెజార్టీ సాధిస్తుందన్నారు. హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన బీఆర్‌ఎస్ పార్టీ ముఖ్యనాయకులు కోలపూడి దయాకర్, వారి అనుచరులు మేళ్ళచెర్వు మండలం కందిబండ గ్రామానికి చెందిన పలు కుటుంబాలు ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సాముల శివారెడ్డి, పట్టణ కాంగ్రెస్ అద్యక్షులు తన్నీరు మల్లిఖార్జున్, మున్సిపల్ చైర్మన్ గెల్లి అర్చనరవి, మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్‌గౌడ్, కాంగ్రెస్ కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ కస్తాల శ్రావన్‌కుమార్, కౌన్సిలర్ కోతి సంపత్‌రెడ్డి, రాజానాయక్, నాయకులు జక్కుల మల్లయ్య, కోలపూడి యోహాన్, ఆదెర్ల శ్రీనివాస్‌రెడ్డి, బంటు సైదులు, ఎస్‌కే. సైదా, ఉద్దండు, ఫరీద్, మేళ్ళచెర్వు జెడ్పీటీసీ శాగంరెడ్డి పద్మాగోవింద్‌రెడ్డి, ఓబీసీ చైర్మన్ రామచంద్రయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భాస్కర్‌రెడ్డి, వర్కిగ్ ప్రెసిడెంట్ నందిరెడ్డి ఇంద్రారెడ్డి, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, యువజన సంఘం నాయకులు, ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

## పోలింగ్ విధులు, బాధ్యతలు పట్ల అవగాహన కార్యక్రమం



**భువనగిరి, నవంబర్ 4 (మనం న్యూస్):** పోలింగ్ రోజున చేయవలసిన విధులు, బాధ్యతలపై ప్రిసైడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు పూర్తి అవగాహన పొందాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంతు కే.జెండగే సూచించారు. శనివారం నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు పోలింగ్ విధులు, బాధ్యతలు పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహి ంచబడింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ రోజున నిర్వహించే విధుల పట్ల, ఇవిఎం యంత్రాల పట్ల పూర్తి అవగాహన పొందాలని తెలిపారు. పోలింగ్ ఏజెంట్లకు సీక్రెసి ఓటింగ్, పోలింగ్ నియమాలపై వివరించాలని, పోలింగ్ ప్రారంభానికి 90 నిమిషాల ముందు మాక్ పోలింగ్ నిర్వహించే విధానంపై వారికి వివరించాలని, పోలింగ్ ఏజెంట్ల సమక్షంలో మాక్ పోలింగ్ జరపాలని, మాక్ పోలింగులో తక్కువ కాకుండా 50 ఓట్లు వేయాలని, రిజల్ట్ చూసిన తర్వాత ఈవీఎం యంత్రాన్ని క్లియర్ చేయాలని, అనంతరం అసలైన పోలింగుకు సన్నద్ధం కావాలని సూచించారు. బ్యాలెట్, కంట్రోల్ యూనిట్లు, వి.వి. ప్యాట్లను పోలింగ్ కేంద్రాలలో అమర్చడం, హ్యాండ్ బుక్ లోని ప్రతి అంశాన్ని తెలుసుకొని ఉండాలని, హ్యాండ్ బుక్ లో సూచించిన విధంగా మొత్తం పోలింగ్ సామాగ్రిని సేకరించుకోవాలని, ఫారములు, స్టాచ్యుటరీ, నాన్ స్టాచ్యుటరీ కవర్స్, మెటీరియల్స్, మాక్ పోల్ సర్టిఫికెట్ ఇచ్చే విధానంపై, ఇవిఎం యంత్రాలలో క్లోజ్, రిజల్టు, క్లియర్ వ్యవస్థలపై, వీవీప్యాట్ లో 7 సెకన్లలో వచ్చే స్లిప్స్ పై, పోల్ జరిగే సందర్భంలో కంట్రోల్ యూనిట్, వీవీ ప్యాట్, బ్యాలెట్ యూనిట్లలో ట్రబుల్ షూట్స్ పై అవగాహన పొందాలని, మాక్ పోల్ సందర్భంగా కంట్రోల్ యూనిట్, బ్యాలెట్ యూనిట్లలో ఏదైనా పనిచేయక పోయినా దానిని మాత్రమే మార్చాలని, పోలింగ్ జరిగే సందర్భంలో మాత్రం ఏది పనిచేయకపోయినా అన్నింటిని మార్చాలని, ఈ సందర్భంగా మాక్ పోల్ తిరిగి నిర్వహించాలి, కానీ ఒక్కొక్క అభ్యర్థికి ఒక ఓటును మాత్రమే వేయించాలని తెలిపారు. ఓటింగు గోప్యత నిబంధనలపై అవగాహన పెంచుకోవాలని, బ్యాలెట్ గోప్యతను కాపాడే విధంగా ఓటింగ్ కంపార్ట్మెంట్లను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. పోలింగ్ స్టేషన్ ప్రాంతం, ఓటర్ల వివరాలు తెలిపే నోటీసు బోర్డులు, ఫారం-7లో పోటీలో ఉన్న అభ్యర్థుల జాబితాని పోలింగ్ స్టేషన్ బయట ప్రదర్శించాలని, ఓటర్లకు అవసరమైన సహాయం అందించడానికి బూత్ లెవల్ ఆఫీసర్ల ద్వారా హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని తెలిపారు. పోలింగ్ సందర్భంలో వచ్చే టెండర్ ఓటు, ఛాలెంజ్ ఓటు, టెస్ట్ ఓట్లపై అవగాహన పెంచుకోవాలని, పోలింగ్ పూర్తయిన తర్వాత కంట్రోల్ యూనిట్ లో క్లోజ్ బటన్ పోలింగ్ ఏజెంట్ల ముందు చేసి డిక్లరేషన్ ఇవ్వాల్సి ఉంటుందని తెలిపారు. ప్రిసైడింగ్ ఆఫీసర్ హ్యాండ్ బుక్ లోని సూచనల ప్రకారం అన్ని పత్రాలను సీల్ చేయాలని తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ ఏ.భాస్కరరావు కూడా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి మాస్టర్ ట్రైనర్ హరినాథ రెడ్డి, అసెంబ్లీ స్థాయి మాస్టర్ ట్రైనర్స్ శిక్షణా కార్యక్రమాలను నిర్వహించారు.

## విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి

- కష్టపడితేనే ఉద్యోగ భవిష్యత్తు ఉంటుంది
- పేద విద్యార్థులు విదేశాలకు వెళ్లి చదువుకొని స్థిరపడాలి
- జిఎన్ఎఫ్ ఫౌండర్ రాయదాస్ మంతెన



**నల్గొండ నవంబర్ 4 (మనం న్యూస్)** విద్యార్థులు అని రంగాల్లో రాణించాలని, కష్టపడి చదివితేనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని జిఎన్ఎఫ్ ఫౌండర్ రాయదాస్ మంతెన ( ఎన్ఆర్ఐ) అన్నారు. శనివారం పట్టణంలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాలలో విద్యార్థినలకు ప్రస్తుత విద్య భవిష్యత్తులో ఉద్యోగ అవకాశాలు అనే అంశంపై కళాశాల లో విద్యార్థినిలకు సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం విద్యార్థినిలు ప్రతి అంశాన్ని క్షుణంగా అధ్యయనం చేయాలన్నారు. వచ్చిన ప్రతి అవకాశాన్ని సద్వినియో చేసుకోవాలన్నారు. విదేశీ విద్య విదేశీ ఉద్యోగం అనగానే భయపడాల్సిన అవసరం లేదన్నారు. ప్రస్తుతం ప్రపంచం అంతా ఒకటే అయిందని అన్నారు. తమకు వచ్చే సందేహాలను విద్యార్థినిలు అధ్యాపకులను అడిగి నివృత్తి చేసుకోవాలన్నారు. తాను కూడా పేదరికంలో ఉండి కష్టపడి గురుకుల పాఠశాలలో నుండి చదివి ఈ స్థాయికి వచ్చానని అన్నారు. విద్యార్థినిలు తమ తానుగా ఎప్పుడు కూడా తక్కువ అంచనా వేసుకోవద్దని అన్నారు. అనంతరం విద్యార్థినిలు అడిగిన సందేహాలను ఆయన నివృత్తి చేశారు. కళాశాల యజమాన్యం, అధ్యాపకులు రాయదాస్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆ కళాశాల ప్రిన్సిపాల్ షేక్ సుల్తానా, వైస్ ప్రిన్సిపాల్ హిమాజా, ఆ సంస్థ సీఈవో రాజీవ్, సిజిసి కోఆర్డినేటర్ డాక్టర్ కె వి సత్య, లెక్చరర్స్ డి యువరాణి, దివ్య, సుమతి, ప్రతిమ, వినీత పాల్గొన్నారు.



## రెండవ రోజు నాలుగు నామినేషన్‌లు దఖలు







సూర్యాపేట నవంబర్ 04 మనం ప్రతినిధి: అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో రెండవ రోజు ఎమ్మెల్యే అభ్యర్థుల నామినేషన్లను ఆర్డీఓ కార్యాలయాలలో శనివారం దఖలు చేశారని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ ఎస్ వెంకట్రావ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కొదాడ నుండి ఇండిపెండెంట్‌గా తండు ఉపేందర్, గంగిరెడ్డి కోటిరెడ్డి, సూర్యాపేట పోతుల యాదగిరి, తుంగతుర్తి దేవర జానయ్య రిపబ్లిక్ ఆఫ్ ఇండియ పార్టీ నుండి నామినేషన్లను దఖలు చేశారని అన్నారు. ఎన్నికల నిబంధనలు పాటిస్తు ఎమ్మెల్యే అభ్యర్థులు సహకరించాలని సూచించారు.

c
m
y
k

మనం
Follow : @Manam news
ఆదివారం నల్లగొండ
05/11/2023
www.manamnews.com
epaper.manamnews.com
నల్లగొండ

## డెంగ్యూ లక్షణాలతో మహిళ మృతి



ఫైల్ ఫోటో

**ఆత్మకూర్ ఎస్ నవంబర్ 04 మనం న్యూస్:** ఆత్మకూర్ ఎస్ మండల పరిధిలోని నెమ్మికల్ గ్రామానికి చెందని సారగండ్ల భాగ్యమ్మ(55) గత వారంరోజులుగా జ్వరంతో బాధపడుతూ శుక్రవారం సూర్యాపేట ఓ ప్రయివేటు ఆసుపత్రికి తీసుకెళ్లగా అక్కడ బిపి, రక్తకణాలు తగ్గడంతో హుటాహుటిన హైదారాబాద్ గాంధీ ఆసుపత్రికి తరలించారు. అక్కడే చికిత్స పొందుతూ శనివారం మృతి చెందింది. భర్త, ఇద్దరు కూమారులు, కూతురు మృతురాలికి ఉన్నారు. మృతి చెందిన భాగ్యమ్మకు పలువురు సంతాపం తెలిపారు.

## మాదిగల విశ్వరూప సభను జయప్రదం చేయండి



**ఆత్మకూర్ ఎస్ నవంబర్ 04 మనం న్యూస్:** ఎబిసిడి వర్గీకరణకు చట్టబద్దత కల్పించాలని డిమాండ్ చేస్తు మండల పరిధిలోని నెమ్మికల్ గ్రామంలో కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నవంబర్ 11వ తేదిన విశ్వరూప మహసభను విజయవంతం చేయాలని ఎమ్మార్‌పిఎస్ మండల అధ్యక్షుడు మేడి కృష్ణ కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు మహేష్, బుచ్చయ్య, బిక్షం, మల్లయ్య, వెంకన్న, నాగరాజు, సూరి, మురళి, మనోజ్, పవన్, వెంకమ్మ, ముత్తమ్మ, లచ్చమ్మ తదితరులు పాల్గోన్నారు.

## రెండవ రోజు సైన్స్ ఎగ్జిబిషన్



**సూర్యాపేట టౌన్ నవంబర్ 04 మనం న్యూస్:** తెలంగాణ గిరిజన గురుకుల సంక్షేమ మహిళా డీగ్రీ కళాశాల సూర్యాపేట నందు సెంటర్ ఫర్ సెల్యూలర్ మాలిక్యూలర్ బయోలజీ ఆధ్వర్యంలో రెండవ రోజు సైన్స్ మొబైల్ ఎగ్జిబిషన్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా విద్యార్థులు జన్యుపరమైన వ్యాధులు, లక్షణాలు, మేనరికపు వివాహాల వల్ల వలన కలిగే పిల్లలకు వంశపారంపర్యమైన వ్యాధులు రాకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని, ఇందుకు సహకరించిన గురుకుల కార్యదర్శి, అధనపు కార్యదర్శికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సునీలా, లక్ష్మయ్య, బి రమ్య, ఎండి నస్రీన్, రేణుక, సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

## అవినీతి రహిత పాలనకై బిజెపిని గెలిపించండి



**సూర్యాపేట టౌన్ నవంబర్ 04 మనం న్యూస్:** అవినీతి రహిత పాలన కొరకు రాబోయే ఎన్నికల్లో బిజెపిని గెలిపించాలని బిజెవైఎం రాష్ట్ర నాయకులు సంకినేని వరుణ్‌రావు కోరారు. శనివారం పట్టణంలోని 9వ వార్డులో ఇంటింటికి భాజాపా ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా సూర్యాపేట ప్రజల చిరకాల కోరిక రైల్వే మార్గం, నాలుగు లైన్ల జాతీయ రహదారిని ఆరు లైన్లుగా విస్తరించడం జరుగుతుందని, అండర్‌పాసులను ఏర్పాటు చేస్తామని, నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పిస్తామని ఇవన్ని కావాలంటే బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి సంకినేని వెంకటేశ్వర్రావును రాబోయే ఎన్నికల్లో గెలిపించాలని కోరారు.

# అంతర్గత రహదాలు లేక ఇబ్బందులపడ్డ ప్రజలు



**సూర్యాపేట టౌన్ నవంబర్ 04 మనం న్యూస్:** గత పాలకుల హయంలో సూర్యాపేటలో అంతర్గత రోడ్లులేక ప్రజలు అనేక ఇబ్బందులను ఎదుర్కోన్నారని మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి సతీమణి సునీత అన్నారు. శనివారం పట్టణంలోని పిల్లలమర్రిలో ఇంటింటికి బిఆర్‌ఎస్ పార్టీ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ....... మ్యానిఫెస్టోలో పేర్కోన్న హామీలను నేరవేర్చిన పార్టీ బిఆర్‌ఎస్ అని, మంత్రి జగదీష్‌రెడ్డి చేసిన అభివృద్ధిని చూసి మరోసారి ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. సూర్యాపేట పట్టణాన్ని దేశంలోనే నెంబర్‌వన్ పట్టణంగా తీర్చిదిద్దేందుకు మంత్రి నడుంబిగించారని తెలిపారు.

**అభివృద్ధికి ఆకర్షితులై స్వచ్ఛందంగా చేరికలు: మంత్రి**

రాష్ట్రంలో, జిల్లాలో బిఆర్‌ఎస్ పార్టీ పాలనలో జరుగుతున్న అభివృద్ధికి వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు ఆకర్షితులై బిఆర్‌ఎస్ పార్టీలో చేరుతున్నారని మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. శ నివారం పట్టణంలోని గాంధీనగర్, బాషానాయక్ తండాలకు చెందిన వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు మంత్రి సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులవుతున్నారని పేర్కోన్నారు. రాబోయే ఎన్నికల్లో బిఆర్‌ఎస్ పార్టీని మూడోసారి గెలిపించాలని కోరారు. పార్టీలో చేరిన వారిలో పురాణపు యాదగిరి, అంజయ్య, ప్రసాద్, రామకృష్ణ, చిన్న రాములు, గురుస్వామి, సాయికూమార్, జానయ్య, జనార్థన్, తదితరులు ఉన్నారు.

## రాష్ట్రంలో బీసీలకు ప్రాముఖ్యతను ఇస్తున్న పార్టీ బిజెపి: సంకినేని

**సూర్యపేట టౌన్ నవంబర్ 04 మనం న్యూస్:** తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు ప్రాముఖ్యతనిస్తున్న పార్టీ బిజెపి అని, రాష్ట్ర అభివృద్ధి బిజెపితోనే సాధ్యమవుతుందని ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం బిఆర్‌ఎస్, కాంగ్రెస్ పార్టీలకు రాజీనామ చేసిన పలువురు కార్యకర్తలు సంకినేని సమక్షంలో బిజెపి కండువ కప్పుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...... సూర్యాపేట నియోజకవర్గంలో ఎన్నికల నాటికి బిఆర్‌ఎస్, కాంగ్రెస్ పార్టీలు ఖాళీ అవుతాయన్నారు. నియోజకవర్గ పరిధిలోని దాసాయిగుడెం, శాంతి నగర్‌లకు చెందిన పలువురు కార్యకర్తలు ఆయా పార్టీలకు రాజీనామ చేసి బిజెపి కండువ కప్పుకున్నారు. పార్టీలో చేరిన వారిలో బస్క శ్రీనివాస్, వెంకన్న, కృష్ణ, లింగయ్య, లక్ష్మయ్యగౌడ్, మధుగౌడ్, ఉపేందర్, శేఖర్, పెద ఉపేందర్, చంద్రమౌళి, చాంద్‌పాషా, జానీ, విజయ్, శ్రీను తదితరులు ఉన్నారు.

## స్టడీ మెటీరియల్ అందజేత



**తిరుమలగిరి నవంబర్ 04 మనం న్యూస్:** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు రూ. 20వేల విలువగల స్టడీ మెటీరియల్‌ను 1983-84కు చెందిన పదవ తరగతి బ్యాచ్ విద్యార్థులు శనివారం అందజేశారు. దీంతో పాటు ఇతర తరగతుల విద్యార్థులకు స్టడీ మెటీరియల్, ఇతర అవసరాల కొరకు మరో రూ. 40వేలను త్వరలో అందజేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా సోమిరెడ్డి స్టడీ మెటీరియల్‌ను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని బాగా చదివి పాఠశాలకు మంచి 10/10 జిపిఎను సాధించాలని సూచించారు. పాఠశాల అభివృద్ధికి విద్యార్థుల శ్రేయస్సు కోసం కృషి చేస్తున్న ప్రధానోపాధ్యాయుడు దామెర శ్రీను కృషిని అభినందించారు. అనంతరం ప్రధానోపాధ్యాయుడు శ్రీను మాట్లాడుతూ..... విద్యార్థులకు చేయుతనుందించిన సోమిరెడ్డి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంతుళ్ల వీరన్న, వెంకన్న, తదితరులు పాల్గోన్నారు.

## మంత్రి జగదీష్‌రెడ్డి విజయం సాధించాలని మెట్ల మొక్కు తీర్చుకున్న వెంకన్న



**పెన్‌పహాడ్ నవంబర్ 04 మనం న్యూస్:** మండల పరిధిలోని కోటపహాడ్ గ్రామానికి చెందిన వరికుప్పల వెంకన్న శనివారం తిరుపతి దేవాలయంలో ఉన్న మెట్ల మార్గం ద్వారా మోకాలిపై నడిచి మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి మూడవసారి గెలవాలని తన అభిమానాన్ని చాటాడు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధి చేసిన ఘనత గుంటకండ్ల జగదీష్‌రెడ్డిదేనని కొనియాడారు.

## కోమటిరెడ్డి బ్రదర్స్‌ని విమర్శించే స్థాయి ఎవరికీ లేదు:వేముల వీరేశం



**చిట్యాల, నవంబర్ 04(మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో శాసనసభ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీలో చేరికలు కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా నల్గొండ జిల్లా నకిరేకల్ నియోజకవర్గంలోని చిట్యాల మున్సిపాలిటీ పరిధిలో కాంగ్రెస్ అభ్యర్థి వేముల వీరేశం ఆధ్వర్యంలో వివిధ పార్టీల నుంచి కాంగ్రెస్ పార్టీలోకి పలువురు చేరారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వేముల వీరేశం స్థానిక శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఇంటింటి ప్రచారాన్ని కొనసాగించారు. అనంతరం వేముల వీరేశం కార్యక్రమంలో మాట్లాడుతూ కోమటిరెడ్డి బ్రదర్స్ ని విమర్శించే స్థాయి ఎవరికీ లేదని నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆరు గారింటి పథకాలు అమలు అవుతాయని ప్రజలంతా మార్పు రావాలని కోరుకుంటున్నారని అధికార పార్టీ మాపై చేస్తున్న అసత్య ప్రచారాలు ఆరోపణలకు సంబంధించి వీడియో రికార్డు పూర్తి ఆధారంతో ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో చిట్యాల మున్సిపాలిటీకి చెందిన బిఆర్‌ఎస్ పార్టీ ఎంబిసి సెల్ మండల అధ్యక్షుడు తాండూరి చంద్రం, కనకదుర్గ దేవాలయం మాజీ డైరెక్టర్ గుంటూర్ శ్రీనివాస్ చారి, టిఆర్‌ఎస్ పార్టీ మైనార్టీ నాయకులు ఎండి లతీఫ్, శ్రీను ప్రదీప్ గోపాల్ వెంకన్న, తిరుమల ప్రదీప్ కాంగ్రెస్ కండువా కప్పుకొని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ప్రచారం నిర్వహించారు.

## కొదాడలో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం



**నడిగుడెం నవంబర్ 04 మనం న్యూస్:** కొదాడలో రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం తథ్యమని ఆ పార్టీ మండల వర్కింగ్ ప్రసిడెంట్ గుండు శ్రీనివాస్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి వేపూరి సుదీర్ తిరుపతమ్మ అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఆ పార్టీ రాష్ట్రంలో అమలు చేసే ఆరు గ్యారేంటీలపై గ్రామ శాఖ అధ్యక్షుడు నర్సిరెడ్డి ఆధ్వర్యంలో గడపగడపకు కాంగ్రెస్ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... ఎన్నికల ముందు సిఎం కేసిఆర్ హామీలను తెలంగాణ ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరన్నారు. ప్రచారానికి ముందు స్థానిక రామాలయం, చర్చి, ముత్యాలమ్మగుడి, మసీద్, ఆంజనేయ దేవాలయాలలో కొదాడులో ఉత్తమ్ పద్మవతి, హుజుర్‌నగర్‌లో ఉత్తమ్‌కూమార్‌రెడ్డిలు గెలువాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాగలక్ష్మీమల్లేష్‌యాదవ్, నాయకులు వెంకట్‌రెడ్డి, నాగరాజు, వెంకన్న, ఆంజనే యులు, రాంరెడ్డి, శేఖర్‌రెడ్డి, లింగరాజు, రామారావు, విజయ, రాము, శివకృష్ణ, రాజు, లింగయ్య, పుల్లయ్య, ప్రతాప్‌రెడ్డి, రియాజ్, పాపయ్య, మురళి, నరేష్, గవాస్కర్, సామేల్ పాల్గోన్నారు.

# ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో బెల్టు దుఖాణాలపై దాడులు

– 7కేసులు నమోదు, 2బైక్‌లు స్వాధీనం

**హుజూర్‌నగర్, నవంబర్4, మనంన్యూస్‌:** నియోజకవర్గ పరిధిలోని హుజూర్‌నగర్ ఎక్సైజ్ సిబ్బంది, సూర్యపేట డీటీఎఫ్, నల్గొండ ఎన్‌ఫోర్స్‌మెంట్ సిబ్బంది ఆధ్వర్యంలో శనివారం పలు బెల్టు దుఖాణాలపై దాడులు నిర్వహించారు. ఈ దాడులలో60బీర్లు, 147లీక్కర్ బాటిల్స్ స్వాధీనం చేసుకుని, 7గురు వ్యక్తులపై కేసు నమోదు చేసి, 2బైక్‌లను స్వాధీనం చేసుకున్నారు. మఠంపల్లి మండలం చౌటపల్లికి చె ందిన కాసాని ఆరవింద్



మోటర్ సైకిళ్‌పై తరలిస్తున్న 10లీటర్ల నాటుసారా

స్వాధీనం చేసుకున్నామన్నారు. అంతేకాకుండా ఏపీకి చెందిన గుగులోత్ చిన్న మేళ్ళచెర్వు నుండి ఆంధ్రాకు లిక్కర్ తరలిస్తుండగా అతని వద్ద నుండి 120లిక్కర్ బాటిల్స్, శూన్యపహడ్ తండాకు చెందిన సబావత్ శ్రీను, ధరావత్ సోనియా, హుజూర్‌నగర్‌కు చెందిన అచ్చిబాబు నుండి 60బీర్లు, 27లిక్కర్ బాటిల్స్, కొత్తతండాలో 800లీటర్ల బెల్లంవాష్‌ను స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ సీఐ నాగార్జున్‌రెడ్డి తెలిపారు. ఈ దాడులలో ఎస్‌ఐలు వెంకన్న, జగన్‌మోహన్‌రెడ్డి, దివ్య, సిబ్బంది నాగరాజు, నాగయ్య, రఫీ, నాగరాజు, ధనుంజయ్, నరేష్, నాగమణిలు ఉన్నారు.

## జాజిరెడ్డిగూడెం మండలంలో జరిగే ఎమ్మెల్యే ప్రచార కార్యక్రమాన్ని విజయంతం చేయాలి



**జాజిరెడ్డిగూడెం, నవంబర్04(మనం న్యూస్):** అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా తుంగతుర్తి నియోజకర్గంలోని జాజిరెడ్డిగూడెం మండలంలో ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిశోర్‌కుమార్ పర్యటన కార్యక్రమాన్ని విజయంతం చేయాలని బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గుండగాని సోమేష్‌గౌడ్ అన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయం 8.00బొల్లంపల్లి, ఉదయం 8.30సీతారాంపురం, ఉదయం 9.30కొత్తగూడెం, 10.30 రామన్నగూడెం, 11.00వేల్పుచర్ల, సాయంత్రం 4.00అడివెంల, 5.00 ఉయ్యాలవాడ, 6.00 కుంచ మర్తి గ్రామంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొననున్నట్లు తెలిపారు. ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని కార్యకర్తలు, నాయకులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయంతం చేయాలని కోరారు.

## రాష్ట్రంలో బీజేపీ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం



**జాజిరెడ్డిగూడెం, నవంబర్04(మనం న్యూస్):** రాష్ట్రంలో బీజేపీ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని బీజేపీ తుంగతుర్తి ఎమ్మెల్యే అభ్యర్థి కడియం రామచంద్రయ్య అన్నారు. శనివారం జాజిరెడ్డిగూడెం మండలం నాణ్యతండా, సూర్యానాయక్ తండా, కోమటిపల్లి, జాజిరెడ్డిగూడెంలో ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణను బీఆర్‌ఎస్ పదేళ్ల పాలనలో అప్పుల రాష్ట్రంగా మారిందని తెలిపారు. స్థానికుడైన తనను గెలపించాలని కోరారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ కోక న్వీనర్లు, కాపా రవికుమార్, కూరాకుల వెంకన్న, మల్లెపాక సాయిబాబా, ఎం. యాదగిరి, దీనదయాల్, బీజేపీ మండల అధ్యక్షుడు పగిళ్ల శంకర్, కూర శంకర్, కీర్తి వెంకన్న, మారపాక రాములు, జిన్న అశ్విన్, బిక్షంరెడ్డి, రుకన్నయ్య, బుర్ర జనార్ధన్, నగేష్, వివిధ గ్రామాల అధ్యక్షులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి పింగల్ అన్న సేవాదల్ ఆపన్న హస్తం



**బీబీనగర్: నవంబర్4, (మనం న్యూస్):** మండల కేంద్రానికి చెందిన ఎర్రోజు చంద్రమౌళి అమ్మ ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందింది. బాధిత కుటుంబ సభ్యులు నిరుపేదలు కావడంతో శనివారం వారి కుటుంబాన్ని పింగల్ అన్న సేవాదల్ అధ్యక్షుడు ఎండీ .మోయిన్ పరామర్శించి, మానవతా దృక్పథంతో తమ వంతు సహాయంగా నిత్యవసర సరుకులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పింగల్ అన్న సేవాదల్ గౌరవ అధ్యక్షుడు కాసుల రఘునందన్ గౌడ్ , తుమ్మల నరసింహా రెడ్డి , ఎలుగల నరేందర్ పాల్గొన్నారు.

## పేద ప్రజలకు సాయం చేయడమే ఆరాధ్య ఫౌండేషన్ లక్ష్యం



**జాజిరెడ్డిగూడెం, నవంబర్04(మనం న్యూస్):** పేద ప్రజలకు సాయం చేయడమే ఆరాధ్య ఫౌండేషన్ లక్ష్యమని ఆరాధ్య ఫౌండేషన్ మండలం వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సింగ వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం జాజిరెడ్డిగూడెం మండలం కాసర్లపహాడ్ గ్రామానికి చెందిన వద్దిగళ్ల మల్లేష్ తీవ్రమైన టువంటి డెంగ్యూ ఫివర్‌తో మరణిండం జరిగింది. ఆరాధ్య ఫౌండేషన్ ఛైర్మన్ తాడోజు వాణిశ్రీకాంత్‌రాజ్ ఆదేశాల మేరకు వారి కుటుంబానికి 50కేజీల బియ్యంను ఫౌండేషన్ సభ్యులు కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈసందర్బంగా నర్సింగ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఆరాధ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేవ కార్యక్రమలు చేస్తున్నట్లు తెలిపారు. పేద కుటుంబాలకు ఆదుకోవడానికి ఆరాధ్య ఫౌండేషన్ కృషి చేస్తుందన్నారు. ఈకార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షుడు కొమ్ము విజయ్‌కుమార్, మండల మీడియా ఇంఛార్జి రెంటాల కరుణ కుమార్, ఆరాధ్య ఫౌండేషన్ సభ్యులు అభిలాష్, ఇటుకల చిరంజీవి, గ్రామశాఖ అధ్యక్షుడు బొల్లం లింగరాజు, సంజీవ, వెంకన్న, సత్తయ్య, నర్సయ్య, రమేష్, సురేష్, దుర్గయ్య, మహేష్, బన్ని, శాంతయ్య, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి సంక్షేమం నా లక్ష్యం



– హుజూర్‌నగర్‌లో భారీ మెజార్టీతో గెలిపించాలి

– ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

**గరిడేపల్లి/నేరేడుచర్ల,నవంబర్4,మనంన్యూస్‌:** అభివృద్ధి సంక్షేమమే నా లక్ష్యమని హుజూర్‌నగర్‌లో మళ్ళీ బీఆర్‌ఎస్ జెండా ఎగురవేస్తామని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. నేరేడుచర్ల పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయాన్ని శనివారం ఆయన ప్రారంభిoచారు. అనంతరం జాన్‌పహడ్ రోడ్డులో ఇంటింటి చేపట్టిన బీఆర్‌ఎస్ పార్టీ ప్రచారం కార్యక్రమంలో పాల్గొని తెలంగాణ ప్రభుత్వం చేపట్టి అభివృద్ధి సంక్షేమ పథకాలను గుర్తుంచుకుని కారు గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నేరేడుచర్ల పట్టణ బీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షులు కొణతం వెంకట్‌రెడ్డి, మున్సిపల్ చందమళ్ళ జయబాబు, గ్రంధాలయ చైర్మన్ మార్కండేయ, మార్కెట్ కమిటీ చైర్మన్



శ్రీధర్, ఎంపీపీ లక్కమళ్ళ జ్యోతి, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గరిడేపల్లి మండలంలో... మండల పరిధిలోని కీతవారిగూడెం గ్రామంలో సీతారామచంద్ర,లక్ష్మణ, ఆంజనేయస్వామి వార్ల జీవధ్వజ శిఖర ప్రతిష్టాత్మక మహోత్సవ కార్యక్రమం శనివారం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డిరజిత దంపతులు, సర్పంచ్ కీత జ్యోతిరామారావు, ముఖ్యనాయకులు, గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

## బీజేపీ జిల్లా కార్యదర్శిగా కొండ హరీష్ నియామకం



**హుజూర్‌నగర్,నవంబర్4,మనంన్యూస్‌:** హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన కొండ హరీష్‌ను సూర్యపేట జిల్లా బీజేపీ కార్యదర్శిగా నియమిస్తూ జిల్లా అధ్యక్షులు బొబ్బా భాగ్యరెడ్డి శనివారం ఉత్తర్వులు జారీ చేసి నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కొండ హరీష్ మాట్లాడుతూ.... హైదారాబాద్,వరంగల్, ఖమ్మం జిల్లాలలో బీజేపీ పార్టీలో గత 10సంవత్సరాలుగా సమన్వయ కార్యకర్తగా పనిచేశానన్నారు. బీజేపీకి నేను చేసిన సేవలను గుర్తించి సూర్యపేట జిల్లా బీజేపీ కార్యదర్శిగా నియమించినందుకు బీజేపీ రాష్ట్ర, జిల్లా నాయకులకు కృతజ్ఞతులు తెలిపారు. బీజేపీ పార్టీ బలోపేతానికి, పార్టీ అభ్యర్థుల గెలుపుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో హుజూర్‌నగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చల్లా శ్రీలతరెడ్డి, ఈవి రమేష్, విజయ్, భాస్కర్‌రెడ్డి, స్వామి, గుండెబోయిన వీరబాబు, పత్తిపాటి విజయ్, అంబళ్ళ నరేష్, మస్తాన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మాదిగల విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలి

– ఎంఆర్‌పీఎస్ నియోజకవర్గ ఇంఛార్జ్ అంజనేయులు



**చింతలపాలెం,నవంబర్4,మనంన్యూస్‌:** మాదిగ రిజర్వేషన్ బిల్లు పార్లమెంట్‌లో ప్రవేశపెట్టి అమలు చేయాలని కోరుతూ ఎంఆర్‌పీఎస్ ఆధ్వర్యంలో నవంబర్11న హైదరాబాద్‌లో నిర్వహించనున్న మాదిగల విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలని ఎంఆర్‌పీఎస్ నియోజకవర్గ ఇంఛార్జ్ అంజనేయులు పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలో జరిగిన మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి నియోజకవర్గ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ....ఎన్నికల సమయంలో బీజేపీ మాదిగలకు ఇచ్చిన హామీని నెరవేర్చకుండా మాదిగలను మోసం చేసిందన్నారు. విశ్వరూప మహాసభకు అధికసంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పీఎస్ నాయకులు బచ్చలకూరి ప్రసాద్, బాలచంద్ర, పెద్దపంగు శ్రీను, నాగేశ్వర్‌రావు,ఒగ్గు విశాఖ, వీరబాబు, రమేష్ పాల్గొన్నారు.

## సాగర్ ఆయకట్టు రైతులకు సాగునీటిని విడుదల చేయాలి



**హుజూర్‌నగర్,నవంబర్4,మనంన్యూస్‌:** నాగార్జునసాగర్ ఎడమ కాల్వు పరిధిలోని ఆయకట్టు భూములకు సాగునీటిని విడుదల చేసి పొట్టదశలో ఉన్న వరి పంటలను కాపాడాలని కోరుతూ శనివారం అఖిలపక్ష రైతుసంఘం ఆద్వర్యంలో ఎన్‌ఎస్పీ ఈఈ శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. రైతులు సాగుచేస్తున్న వరి పంట పొలాలు పొట్టదశలో ఉన్నాయని వెంటనే సాగునీటిని విడుదల చేసి ఆదుకోవాలని లేనియడల రైతులు న ష్టపోతారన్నారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష రైతుసంఘాల నాయకులు మేకల నాగేశ్వర్‌రావు, కొప్పోజు సూర్యనారాయణ, దుగ్గి బ్రహ్మం, కంబాల శ్రీనివాస్, కాకి అజయ్, దొంతిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, పిన్నుపురెడ్డి వెంకట్‌రెడ్డి, భిక్షంనాయక్, నర్సిరెడ్డిలు పాల్గొన్నారు.

# మీ బిడ్డగా, మీ సోదరుడిగా, మీ ఇంట్లో సభ్యుడిగా మీ అండగా ఉంటా:ఎమ్మెల్యే బొల్లం మల్లన్న

**కోదాడ,నవంబర్ 04 మనం న్యూస్:** వచ్చే ఐదేండ్లలో ప్రజల సంక్షేమం,అభివృద్ధికి బీఆర్ఎస్ ప్రభుత్వం ఏం చేయబోతున్నదన్న బీఆర్ఎస్ మేనిఫెస్టో అని కోదాడ శాసనసభ్యులు,బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బొల్లం మల్లయ్య యాదవ్,మాజీ ఇంచార్జి శశిధర్‌రెడ్డి అన్నారు. శనివారం బీక్య తండా, రామలక్ష్మీపురం గ్రామాలలో ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ.....నియోజకవర్గంలో గత 9 ఏండ్లలో జరిగిన అభివృద్ధి, ఇంటింటికీ పకడ్బందీగా అమలవుతున్న సంక్షేమ పథకాలే కారు గుర్తు కు ఓటు బ్యాంక్ అని ఆయన అన్నారు.కోదాడ ఇప్పటి వరకు జరిగిన అభివృద్ధి బీఆర్ఎస్ పార్టీ వల్లే జరిగింది.ఇకపై కూడా అభివృద్ధి బీఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమవుతుంది అని ఆయన తెలిపారు. కంటి ముందు అభ్యర్థి ఇంటి ముందు అభివృద్ధి.. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే నేను.ఎప్పుడూ ప్రజల సంక్షేమ అభివృద్ధి కోసమే పాటు పడుతున్నాను అని ఆయన తెలిపారు.బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల ప్రకటనలో,మ్యానిఫెస్టో విడుదలలో,ప్రచారంలో ఎట్లైతే ముందు ఉందో రేపు జరిగే ఎన్నికల్లో కూడా విజయం సాధించడంలో బిఆర్ఎస్ పార్టీ ముందుంటుంది అని అన్నారు.బీఆర్ఎస్ మేనిఫెస్టో చూసి ప్రతిపక్షాల మైండ్ బ్లాక్ అయింది అని తెలిపారు. కెసిఆర్ ప్రవేశపెట్టిన దళిత బంధు,రైతుబంధు,ఉచిత కరెంటు,ఆసరా పెన్షన్ వంటి సంక్షేమ పథకాల పేర్లు మార్చి కాంగ్రెస్ గ్యారెంటీల పేరుతో మోసం చేసే ప్రయత్నం చేస్తుంది అని తెలిపారు.అదే బీఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టోకి,హామీలకు ముఖ్యమంత్రి కేసీఆర్ గ్యారెంటీ అని ఆయన అన్నారు.వచ్చే ఐదేండ్లలో



ప్రజల సంక్షేమం,అభివృద్ధికి బీఆర్ఎస్ ప్రభుత్వం ఏం చేయబోతున్నదన్న బీఆర్ఎస్ మేనిఫెస్టో అని ఆయన తెలిపారు.తెలంగాణలో 93 లక్షల పైగా కుటుంబాలకు కేసీఆర్ బీమా.. ప్రతి ఇంటికి ధీమా పథకం 5 లక్షల బీమా ఇవ్వడం జరుగుతుంది అని ఆయన తెలిపారు.తెలంగాణ అన్నపూర్ణ పథకం' పేరుతో... తెల్ల రేషన్ కార్డు దారులకు సన్న బియ్యం ఇవ్వడం జరుగుతుంది అని ఆయన అన్నారు.ఆసరా పెన్షన్ రూ.2016 నుండి రూ.5016 పెంపు అధికారంలోకి మొదటి సంవత్సరం రూ.3016 చేసి 5 సంవత్సరాల్లో రూ.5016 చేయడం జరుగుతుంది అని తెలిపారు.వికలాంగుల పెన్షన్ రూ.4016 నుండి రూ.6016 పెంపు,రైతు బంధు పథకం ఎకరానికి రూ.10,000 నుండి రూ.16,000 వేలకు పెంపు, మొదటి సంవత్సరం ఎకరానికి రూ.12,000 చొప్పున ఇచ్చి పెంచుతూ రూ.16, 000 ఇవ్వడం జరుగుతుంది. సౌభాగ్య లక్ష్మీ పథకం అర్హులైన ప్రతి మహిళకు రూ.3,016లు భృతి, ఇవ్వడం జరుగుతుంది అని తెలిపారు. అర్హులైన వారికి రూ.400లకే గ్యాసి సిలిండర్,అక్రిడేషన్ కార్డున్న ప్రతి జర్నలిస్ట్ కుటుంబానికి రూ.400లకే గ్యాస్ సిలిండర్ ఇవ్వడం జరుగుతుంది అని ఆయన అన్నారు.ఆరోగ్య లక్ష్మీ పెంపు ఆరోగ్య లక్ష్మీ రూ.15 లక్షలకు పెంచడం జరుగుతుంది అని ఆయన అన్నారు. బీసీలకు లక్ష రూపాయల ఆర్థిక సాయం, దళిత బంధు కొనసాగింపు జరుగుతుంది అని ఆయన అన్నారు. కర్ణాటకలో కాంగ్రెస్ గ్యారంటీలు పూటకొకటి ఎగిరిపోతున్నాయి అని తెలిపారు. ఆరునెలలకే కర్ణాటక అతలాకుతలం అవుతున్నది అని ఆయన అన్నారు.అవమానాలు, అవహేళనలు ఎదుర్కొని పోరాడి తెలంగాణ సాధించుకున్నాం అని అన్నారు.తెచ్చుకున్న తెలంగాణలో కృష్ణ,గోదావరి జలాలను తెలంగాణ బీళ్లకు మళ్లించుకున్నాం అని తెలిపారు.స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఇంత వేగంగా అభివృద్ధి చెందిన రాష్ట్రం లేదు అని అన్నారు. ప్రజల కండ్ల ముందు కనిపిస్తున్న అభివృద్ధి వదిలేసి కాంగ్రెస్ మాటలు ప్రజలు నమ్మరు అని తెలిపారు. కాంగ్రెస్ చేసిన గాయాలను ప్రజలు అప్పుడే మరిచిపోరు అని అన్నారు. కాంగ్రెస్ పాలనలో అనుభవించిన బాధలు, కష్టాలు ప్రజలకు తెలుసు అని తెలిపారు. అప్పుడే వాటిని మరిచిపోయి ప్రజలు కాంగ్రెస్‌ను ఆదరిస్తారనుకోవడం అత్యాశ అని అన్నారు. గత తొమ్మిదిన్నరేళ్లుగా ప్రజలతో ఉన్నాం అని ఆయన అన్నారు.ఈకార్యక్రమంలో ఎంపీపీ చింత కవిత రాధారెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు, మండల నాయకులు, సొసైటీ చైర్మన్,డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత

### ఎంపీపీ గౌరవ సలహాదారుడు పోకల రాజు



**మాడుగులపల్లి నవంబర్ 20 (మనం ప్రతినిధి)** మండల పరిధిలో కల్వెలపాలెం గ్రామానికి చెందిన దాసరి నాగయ్య శ్రీ లక్ష్మీ రైస్ ఇండస్ట్రీస్ లో పనిచేస్తుండగా అతనికి రెండు చోట్ల కాలు విరగడంతో మిర్యాలగూడలోని వర్షిత ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నా విషయం తెలుసుకున్న మాడుగులపల్లి ఎంపీపీ గౌరవ సలహాదారుడు పోకల శ్రీవిద్యరాజు హాస్పిటల్ వద్దకు వెళ్లి దాసరి నాగయ్య కుటుంబాన్ని పరామర్శించి ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన వెంట సర్పంచ్ గడ్డమీద సైదులు గ్రామ శాఖ అధ్యక్షులు కేసాని పూర్ణయ్య నాంపల్లి జగన్ దాసరి వెంకన్న ఉన్నారు.

## ట్రాక్టర్ పై నుండి కింద పడి వ్యక్తి



**మాడులపల్లి నవంబర్ 2 (మనం ప్రతినిధి)** ట్రాక్టర్ పై నుండి కింద పడి వ్యక్తి చనిపోయిన ఘటన మాడ్గులపల్లి మండల పరిధిలో జరిగింది. మాడ్గులపల్లి SI K. నరేష్ గారు తెలిపిన వివరాల ప్రకారం తిప్పర్తి మండలం ఎల్లమ్మ గూడెం గ్రామంకు చెందిన ముక్కముల. సైదులు తండ్రి లింగయ్య వయసు.33 సంవత్సరాలు తేదీ 01.11.2023 రోజు ఉదయం తన యొక్క ట్రాక్టర్ TS 05 UC 8112 గల దానిపై ధాన్యం లోడ్ వేసుకొని, మిర్యాలగూడ మిల్లు లో అమ్ముకొని తిరిగి తన ఇంటికి వస్తుండగా మార్గ మధ్యలో గుర్రప్ప గూడెం స్టేజి వద్దకు వచ్చే సారికి ట్రాక్టర్ అదుపు తప్పి క్రింద పడిపోతుండగా, భయం తో ట్రాక్టర్ పై నుండి దూకగా తీర్వ రక్త గాయాలు కాగా, చికిత్స నిమిత్తం నల్గొండ గవర్నమెంట్ హాస్పిటల్ కి తరలించగా చికిత్స పొందుతూ చనిపోయారు అని మృతుడి భార్య ఇచ్చిన దరఖాస్తు పై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించనైనది అని మాడ్గులపల్లి కైగూరి నరేష్ తెలిపారు. మృతుడికి ఇద్దరు పిల్లలు ఒక్క పాప, ఒక్క బాబు సంతానం కలరు.

## గ్రామాలలో జోరుగా సాగుతున్న బిఆర్ఎస్ పార్టీ ప్రచారం



**గుండాల, నవంబర్, 4, 2023 మనం న్యూస్:** గుండాల, బి ఆర్ ఎస్ పార్టీ ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గొంగిడి సునీత గెలుపు కోసం శనివారం రోజున మండలంలోని పలు గ్రామాలలో ఆ పార్టీ శ్రేణులు జోరుగా ప్రచారం కొనసాగించారు ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ 10 సంవత్సరాల బిఆర్ఎస్ పార్టీ పరిపాలనలో ప్రజలకు అందుచున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రచారం నిర్వహించారు గత రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా గొంగిడి గొంగిడి సునీతను ఎమ్మెల్యేగా గెలిపించుకోగా నియోజకవర్గాన్ని ఎంతగానో అభివృద్ధి పరిచారని మరోసారి గెలిపించుకొని మరింత అభివృద్ధి పరుచుకోవాలని ప్రజలకు సూచించారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ సంఘు బాలకృష్ణ మాజీ ఎంపీపీ సంఘీ వేణుగోపాల్ దాస ప్రసాద్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## టీపిసిసీ క్యాంపెయినింగ్ కమిటీ రాష్ట్ర కోఆర్డినేటర్‌గా కేవల్ఎన్ ప్రసాద్ నియామకం

### – కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తా:కేవల్ఎన్ ప్రసాద్



**కోదాడ,నవంబర్ 04 మనం న్యూస్:** టిపిసిసి క్యాంపెయినింగ్ కమిటీ రాష్ట్ర కోఆర్డినేటర్‌గా కోదాడకు చెందిన తెలంగాణ మున్సిపల్ కౌన్సిలర్స్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు, కౌండిన్యగౌడ సంఘం వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు,కోదాడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రముఖ న్యాయది కేవల్ఎన్ ప్రసాద్ నియామకం అయ్యారు. శనివారం రాష్ట్ర కోఆర్డినేటర్‌గా నియమిస్తూ ఆ కమిటీ రాష్ట్ర చైర్మన్ మధుయాష్కి గౌడ్ నియామక ఉత్తర్వులు జారీ చేశారు. కాగా కోదాడలో నల్గొండ ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా కేవల్ఎన్ ప్రసాద్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన ఎంపీ ఉత్తమ్‌కుమార్ రెడ్డికి, మాజీ ఎమ్మెల్యే పద్మావతికి, మధు యాష్కి గౌడ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు.కాగా కేవల్ఎన్ ప్రసాద్ నియామకం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్ రావు,మాజీ డిసిసిబి చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు,టీపిసిసీ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి,పట్టణ అధ్యక్షులు వంగవీటి రామారావు,మైనార్టీ నాయకులు షేక్ బషీర్ పాల్గొన్నారు..

## హుజూర్‌నగర్‌లో బీజేపీ జెండా ఎగురవేస్తాం

### – బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్లా శ్రీలతరెడ్డి



**గరిడేపల్లి,నవంబర్4,మనంన్యూస్:** బీజేపీ రాష్ట్ర నాయకత్వం తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ముచేయకుండా హుజూర్‌నగర్ నియోజక వర్గంలో కాషాయ జెండా ఎగురవేస్తామని నియోజకవర్గ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్లా శ్రీలతరెడ్డి అన్నారు. మండల కేంద్రంలో బీజేపీ ముఖ్యనాయకులతో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ.... 10ఏళ్ళ బీఆర్ ఎస్ పార్టీ, అంతకుముందు కాంగ్రెస్ పార్టీల పాలనతో ప్రజలు విసుగు చెందారన్నారు. మహిళగా మీ ముందుకు వచ్చానని నియోజకవర్గ ప్రజలు ఆదరిస్తారనే నమ్మకం ఉందన్నారు. ప్రధాని మోడీ పథకాలను ప్రతి ఇంటికి తెలియజేస్తు రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావడానికి కృషి చేస్తామన్నారు. సుధీర్ఘకాలంగా పార్టీపని చేస్తూ తనకు టికెట్ రావడానికి సహకరించిన జిల్లా అధ్యక్షులు బొబ్బా భాగ్యరెడ్డి, రాష్ట్ర నాయకులు గట్టు శ్రీకాంత్‌రెడ్డిలకు ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో సెక్షన్ ఇంఛార్జ్ ఎమ్మెల్సీ రవికుమార్, అసెంబ్లీ ప్రచారి ఈవీ రమేష్, జిల్లా అధ్యక్షులు బొబ్బా భాగ్యరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు పోకల వెంకటేశ్వర్లు, ఓబీసీ మోర్చా అధ్యక్షులు అంబళ్ళ నరేష్, బాల వెంకటేశ్వర్లు, మేకల వెంకటేశ్వర్లు, నర్సింగ్ అంజయ్య, కేంద్రఇంఛార్జ్‌లు, మండల కమిటీ నాయకులు పాల్గొన్నారు.

## శంకర్ నాయక్‌కు అసెంబ్లీ టికెట్ కేటాయించాలి



**దామరచర్ల నవంబర్ 04(మనం న్యూస్):** ఈరోజు నల్లగొండ ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డి గారిని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకుల బృందం కలిసి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శంకర్ నాయక్ గారికి మిర్యాలగూడ అసెంబ్లీ టికెట్ కేటాయించాలని కోరారు. గత 30 సంవత్సరాల నుండి వివిధ హోదాలలో కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు కృషి చేసిన శంకర్ అన్నకు మిర్యాల గూడ టికెట్ కేటాయించాలని దానికి మీ వంతు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి నాగరాజు , ఓబీసీ సెల్ అధ్యక్షులు శ్రీనివాస్, ఎక్స్ ఎంపిటిసి బాలు, జిల్లా ఆదివాసి కాంగ్రెస్ నాయకులు నాగు నాయక్, అంజి నాయక్ ,రవీంద్ర నాయక్ పాండు నాయక్ ,తపస్ బాలు, రఘునాయక్, దినేష్ నాయక్, దుర్గారావు, ఎమ్మెల్యే వెంకటేశ్వర్లు, ఖాదర్, తాళ్లపల్లి విజయ్ పాల్గొన్నారు.

# ఆక్యుపంచర్ నాచురోపతి అవగాహన ఆరోగ్య శిబిరం

**- ఆక్యుపంచర్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి.**

**- కారింగుల బలరామ్మూర్తి ట్రస్ట్ చైర్మన్ కేఎల్ఎన్ ప్రసాద్.**



**కోదాడ,నవంబర్ 04 మనం న్యూస్:** కోదాడ పట్టణం భవాని నగర్ లో గల పెన్షనర్స్ భవన్ లో కారింగుల బలరామమూర్తి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ధన్వంతరి ఆకుపంచర్,నేచర్ క్యూర్ సెంటర్ వారి సౌజన్యంతో ఆక్యూపంచర్ న్యాచురోపతి ఆరోగ్య, అవగాహన శిబిర పెన్షనర్స్ సంఘం అధ్యక్షుడు వేనేపల్లి శ్రీనివాస రావు అధ్యక్షతన జరిగిన వైద్య శిబిరంలో పెన్షనర్స్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య కార్యక్రమం ప్రారంభించి,మాట్లాడుతూ పెన్షనర్స్ కుటుంబ సభ్యుడైన కారింగుల బలరామ్మూర్తి జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు వారి పేరు మీద చారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటు చేసి పెన్షనర్స్ కి రిటైర్డ్ ఎంప్లాయిస్ కి, పేద ప్రజలకు ఉచితంగా ఎటువంటి లాభాపేక్ష లేకుండా వైద్య సేవలు అందించటం సంతోషకరమని అన్నారు . ఈ సందర్భంగా ట్రస్ట్ నిర్వాహకులు మాట్లాడుతూ ప్రతి శనివారం రోజు న్యాచురోపతి ఆక్యుపంచర్ వైద్య సేవలు అందుబాటులో ఉంటుందని కావున ఎటువంటి ప్రమాదకరమైన సైడ్ ఎఫెక్ట్స్ లేని ఈ వైద్య సేవలు అందరూ వినియోగించుకోవాలని కోరారు. కాస్మిక్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆక్యుపంక్చర్ న్యాచురోపతి,హైదరాబాద్ వారు ధన్వంతరి ఆక్యుపంచర్ నేచర్ క్యూర్ సెంటర్ వారి సహకారంతో ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.ఆక్యుపంచర్ హీలర్ యరగాని పవన్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ ఆక్యుపంచర్ అనేది పురాతనమైన భారతీయ వైద్య కళ అని ఎటువంటి సైడ్ ఎఫెక్ట్స్ లేని అత్యంత సురక్షితమైన ప్రత్యామ్నాయ వైద్య విధానం అయిన ఆకుపంచర్ సేవలు ప్రజలందరూ వినియోగించుకోవాలని చిన్న చిన్న వ్యాధులకు కూడా ప్రమాదకరమైన మందులు వాడకుండా అనేక రకాల వ్యాధులను నయం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో కారింగుల బలరామ మూర్తి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కెఎల్ఎన్ ప్రసాద్ గౌడ్,అధ్యక్షుడు కారింగుల అంజన్ గౌడ్,ప్రధాన కార్యదర్శి కారింగుల అరవింద్ గౌడ్,పెన్షనర్స్ సంఘం అధ్యక్షులు వేనేపల్లి శ్రీనివాసరావు,రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య,కార్యదర్శి ఎర్రం శెట్టి లక్ష్మీ నరసయ్య,జిల్లా కార్యదర్శి బొల్లు రాంబాబు,ప్రచార కార్యదర్శి పందిరి రఘువర ప్రసాద్,రాజశేఖర్,రాధ,పెన్షనర్స్ సంఘం సభ్యులు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గడపగడపకు 6 సంక్షేమ పథకాలపై ప్రచారం



**నాగార్జునసాగర్ నవంబర్ 4 మనం న్యూస్:** నందికొండ మున్సిపాలిటీలో 7వ వార్డ్‌లో 12వ రోజు ప్రచారంలో భాగంగా జై కాంగ్రెస్ జై జై కాంగ్రెస్ నినాదాలతో పైలాన్ కాలనీ లో ఈ రోజు అనగా తేది 04-11-2023 ఉదయం 10.00 గంటల నుండి గ్రామంలో గడప గడపకు కాంగ్రెస్ 6 గ్యారంటీలు.మహాలక్ష్మి రైతు భరోసా గృహలక్ష్మి ఇందిరమ్మ ఇండ్లుయువ వికాసం చేయూత 6సంక్షేమ పథకాల పై ప్రచారం చేయటం జరిగింది. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొనడం జరిగింది.

## పూర్వ విద్యార్థుల ఆర్థిక సహాయం



**చిట్యాల, నవంబర్ 04(మనం న్యూస్):** తమతో చదివిన నిరుపేద గృహిణికి పూర్వ విద్యార్థులు బాసటగా నిలిచారు. చిట్యాల హైస్కూల్ 1994-95 బ్యాచ్ పదవ తరగతి మిత్ర బృందం స్థానిక ఇందిరానగర్‌లోని పోకల యేసమ్మ కు కాలుకు దెబ్బ తగిలిన విషయం తెలుసుకోని తమ వంతు సహాయంగా వైద్య ఖర్చుల కోసం రూ.10000లు అందించారు. గతంలో కూడా షాపు నడుపుకోవడానికి ఆమెకు వీరు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో కోనేటి యల్లయ్య, కూరెళ్ల లింగస్వామి, దాసరి నర్సింహా, చొప్పరి శ్రీనివాస్, చాంద్ పాష, జెట్టి సైదులు, గంటెపాక ముత్యాలు, సుధాకర్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీకి వస్తున్న ఆదరణ చూసి వ్యక్తిగత విమర్శలు చేయడం మానుకోలి



**-కాంగ్రెస్ అభ్యర్థి మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం**

**నకిరేకల్, నవంబర్ 4 (మనం న్యూస్)** రోజురోజుకు కాంగ్రెస్ పార్టీకి వస్తున్న ఆదరణ చూసి స్థానిక ఎమ్మెల్యే చిమర్తి లింగయ్య కోమటిరెడ్డి వెంకటరెడ్డి బ్రదర్స్ పైన నీతి విద్యాసాగర్ పైన మరియు తల పైన అసత్య ఆరోపణలు చేస్తున్నారని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం అన్నారు. శనివారం పన్నాలగూడలోని తన క్యాంపు కార్యాలయం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా చిరుమర్తి లింగయ్య కోమటిరెడ్డి బ్రదర్స్ పైన అసత్య ప్రచారాలు మానుకొని తన ప్రజలకు చేసిందేమిటో చెప్పాలి అన్నారు. కోమటిరెడ్డి బ్రదర్స్ కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవ ప్రజలందరికీ తెలుసు అన్నారు. తెలంగాణ సాధన కోసం కాంగ్రెస్లో ఉండి కొట్లాడి తన మంత్రి పదవిని సైతం త్యాగం చేశారన్నారు. నల్గొండలోని ఫ్లోరోసిస్ నిర్మూలన కోసం తొమ్మిది రోజులు నిరాహార దీక్ష చేపట్టిన వ్యక్తి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. నిత్యం ప్రజాసేవ చేసే వ్యక్తులను విమర్శించడం సరికాదన్నారు. 2014 ఎన్నికల్లో నీ ఓటమికి కారణమైతే 2009లో నీకు టికెట్ ఎలా ఇప్పిస్తాడో ఆత్మ పరిశీలన చేసుకోవాలన్నారు. వెంకట్‌రెడ్డి జిల్లాలో కాంగ్రెస్ అభ్యర్థుల నుండి డబ్బులు వసూలు చేశారనేది నిజం కాదు అన్నారు. కాంగ్రెస్ ప్రభంజనం చూసి భయం పట్టుకొని ఇలా మాట్లాడుతున్నారన్నారు. అన్నం పెట్టిన కుటుంబాన్ని ఇలా విమర్శించడంతో ప్రజలను ఈసడించుకుంటున్నారన్నారు. కేసీఆర్ ని గద్దధించడానికి బిజెపి పార్టీలోకి రాజగోపాల్ రెడ్డి వెళ్లారని తెలిపారు.కోమట్ రెడ్డి వెంకట్ రెడ్డి, రాజగోపాల్ రెడ్డి తనపై వ్యక్తిగత విమర్శలు చేస్తున్న వారిపై తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎలక్షన్ కమిషన్‌ని కోరారు. కాంగ్రెస్ పార్టీ భవిష్యత్తులో అందించబోయే సంక్షేమ పథకాలు వివరిస్తూ పల్లెలోకి వెళ్లి ఓట్లు అడుగుతామన్నారు. మీలాగా వ్యక్తిగత విమర్శలు చేయమని తెలిపారు. చిరుమర్తి లింగయ్య మాట్లాడిన మాటలు వెనుక్కు తీసుకొని కోమటిరెడ్డి కుటుంబానికి వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

## హాలియా టైం పాఠశాలలో సైన్స్ పెయిర్



**హాలియా నవంబర్ 4 మనం న్యూస్:** స్థానిక హాలియా టైం పాఠశాలలో ఈ రోజు SLC(STUDENT LED CONFERENCE) సైన్స్ పెయిర్‌ను ఘనంగా నిర్వహించరు. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిధిగా హాలియా SI శోభన్ బాబుగారు హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు.కార్యక్రమంను ఉద్దేశించి శోభన్‌బాబు గారు మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన కల్పిస్తూ పర్యావరణాన్ని పరిరక్షిస్తూ అభివృద్ధిని ఎలా సాధించాలి అనే అంశాలపై సైన్స్ ప్రాజెక్టులు చేసినందుకు విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ మంద నరేందర్ రెడ్డి గారు ప్రిన్సిపల్ కత్తి కోటిరెడ్డి గారు విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## చిట్యాలలోని ఐడియల్ కంపెనీలో ప్రమాదం



**చిట్యాల, నవంబర్ 04(మనం న్యూస్ ):** చిట్యాల పట్టణ శివారు, భువనగిరి రోడ్డులో గల ఐడియల్ ఎక్స్ ప్లోజీవ్స్ కంపెనీలో శనివారం ప్రమాదం చోటు చేసుకున్నట్లు తెలిసింది. కెమికల్ పైపు లీకేజీ కావడంతో ఈ ప్రమాదం జరిగినట్లు సమాచారం. ఎవరికి ఎలాంటి హాని జరగలేదని యాజమాన్యం చెప్తోంది. దట్టంగా పొగలు కమ్ముకోవడంతో శివారు ప్రాంత ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ఇంకా పూర్తి వివరాలు తెలియవలసి ఉంది.

## శేఖర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలి

**వలిగొండ, నవంబర్ 4 (మనం న్యూస్ ):** వలిగొండ పట్టణంలో టిఆర్ ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పైల శేఖర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఇంటిం టి ప్రచారం బిసి సెల్ మండల అధ్యక్షుడు ఐటి పాముల ప్రభాకర్ ఆధ్వర్యంలో మరియు ఎదురుగట్ల భాస్కర్, మచ్చగిరి వెంకటేశం, నందూరి నరసింహ, రాజు,యాదయ్య ప్రచారంలో పాల్గొన్నారు.



## ఆరు గ్యారెంటీలు వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ గడపగడప ప్రచారం



**గుండాల, నవంబర్, 4, 11, 2023 మనం న్యూస్:**గుండాల, కాంగ్రెస్ పార్టీ ఆలేరు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి బీర్ల ఐలయ్య గెలుపు కోసం మండలంలోని మాసాన్ పల్లి గ్రామంలో శనివారం రోజున ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు గడపగడప ప్రచారం నిర్వహించారు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలను అమలు పరుస్తుందని చెప్పారు పేద ప్రజలు ఆర్థికంగా ఎదగాలంటే కాంగ్రెస్ పార్టీ ద్వారానే సాధ్యమవుతుందని తెలిపారు ప్రజలు ఆలోచించి చెయ్యి గుర్తుకు ఓటు వేసి బీర్ల ఐలయ్యను ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో సుంచు యాదగిరి రవికుమార్ కొండలరావు లింగయ్య భిక్షం సోమన్న తదితరులు పాల్గొన్నారు.

## నన్ను గెలిపిస్తే నా ప్రాణం ఉన్నంతవరకు మునుగోడు అభివృద్ధి కొరకు పని చేస్తా బుష్పాక వెంకటయ్య



**మనం న్యూస్ నాంపల్లి:** నాంపల్లి మండలం లోని వడ్డేపల్లి గ్రామానికి చెందిన దీవెన ఫౌండేషన్ చైర్మన్ బుష్పాక వెంకటయ్య ఎమ్మెల్యేగా పోటీ చేయడం జరిగింది ఆయన మాట్లాడుతూ నా ప్రాణం ఉన్నంతవరకు మునుగోడు అభివృద్ధి కొరకు పని చేస్తానని పేదలకు నిరుద్యోగులకు అండగా ఉంటానని తెలిపారు అసెంబ్లీకి వెళ్తానంటున్న దీవెన ఫౌండేషన్ చైర్మన్ బుసిపాక వెంకటయ్య ప్రజలకు జవాబుదారీగా మునుగోడు నియోజక వర్గం అభివృద్ధి చేస్తానని నిరుద్యోగులకు ఉద్యోగాలు వచ్చేటట్టు రైతులకు సమస్యలు లేకుండా చేస్తానని మునుగోడు ని ఎంతో అభివృద్ధి చేస్తానని మాట ఇచ్చారు ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిచి అసెంబ్లీకి వెళ్తానన్నారు నన్ను ఎమ్మెల్యేగా గెలిపించాలని మునుగోడు నియోజకవర్గంలో ఉన్న ప్రజలందరినీ కోరాడు.

## మృతురాలి కుటుంబానికి అండగా నాంపల్లి జెడ్పిటిసి రెడ్డి

### రూ.10వేలు ఆర్థిక సాయం అందజేత



**మనం న్యూస్ నాంపల్లి:** నాంపల్లి మండలం దేవత్ పల్లి గ్రామానికి చెందిన ముదిగొండ రవి 8 వ వార్డు సభ్యులు తల్లి ముదిగొండ ఎల్లమ్మ మృతి చెందారు .విషయం తెలుసుకున్న లినాంపల్లి జెడ్పీటీసీ ఏవి రెడ్డి గలి మృతురాలి కుటుంబాన్ని పరంమర్శించి, మనోధైర్యం కల్పించారు. అనంతరం రూ.10వేలు మృతురాలి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వారి వెంట వడ్డేపల్లి మాజీ సర్పంచ్ వట్టి కోటి సుధాకర్, టిఆర్ఎస్ నాయకులు గెలవాల్ రెడ్డి, నరేందర్ రెడ్డి, ఎరుకల నాగయ్య, జక్కుల సత్యనారాయణ, జక్కుల రాజు, కొత్తగొల్ల సత్యనారాయణ, ఎరుకల పెద్దయ్య, కొమ్ము రాములు, కొత్తగొల్ల శ్రీశైలం, నారోజు రమేష్, పోలేపాక కొండలు, పైసా నరేష్, గ్రామస్తులు కార్యకర్తలు,తదితరులు ఉన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం పరిశీలన



**మునుగోడు నవంబర్ 04(మనం న్యూస్):** మునుగోడు మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ద్వారా ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం రోజున DSO వెంకటేశ్వర్లు పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ ధాన్యం కొనుగోలు చేపట్టవలసిందిగా కొనుగోలు చేసిన ధాన్యమును వెంటనే మిల్లులకు పంపవలసిందిగా మరియు ట్యాబ్ ఎంట్రీలు వెంటనే చేయవలసిందిగా రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో Dm మహమూద్ అలీ, అసిస్టెంట్ రిజిష్టర్ బి.షణ్ముఖ చారి, అసిస్టెంట్ రిజిష్టర్, పాల్గొన్నారు. సంఘ సెక్రెటరీ .సుఖేందర్ ఏపీవో శ్రీదేవి ppc ఇంచార్జ్ పురుషోత్తం, రైతులు, హమాలీలు, తదితరులు పాల్గొన్నారు.

## సర్వేపల్లిలో బిఆర్ఎస్ పార్టీ ఇంటింటి ప్రచారం



**ఆత్మకూర్(ఎం), నవంబర్ 4 (మనం న్యూస్):** ఆత్మకూర్(ఎం) సర్వేపల్లి గ్రామంలో మహిళా మండల అధ్యక్షురాలు సోలిపురం అరుణ ఉపేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గడ్డం దశరథ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షుడు వెంకన్న ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి ప్రచారం మొదలు పెట్టడం జరిగింది. కేసీఆర్ ఎన్నికల హామీలను వివరించడం జరిగింది. మూడోసారి హ్యాట్రిక్ బిఆర్ఎస్ ప్రభుత్వం రాబోతుందని, గొంగిడి సునీత మహేందర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రచారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళలు, పార్టీ కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## కాంగ్రెస్‌లో బిఆర్ఎస్ ఎంబిసి సెల్ మండల అధ్యక్షుడి చేరిక



**చిట్యాల, నవంబర్ 04(మనం న్యూస్):**నకిరేకల్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం నాయకత్వాన్ని బలపరుస్తూ... చిట్యాల మున్సిపాలిటీకి చెందిన పలువురు శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. బీఆర్ఎస్ పార్టీ ఎంబిసి సెల్ మండల అధ్యక్షులు తాడూరి చంద్రం, కనక దుర్గ దేవాలయం మాజీ డైరెక్టర్ గుంటోజు శ్రీనివాస్ చారి, బిఆర్ఎస్ పార్టీ మైనార్టీ నాయకులు ఎండీ లతీఫ్ లు చిట్యాలలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకొని వీరేశం వెంట ప్రచారంలో పాల్గొన్నారు.

## గడప గడపకి బిఆర్ఎస్ పార్టీ సంక్షేమ పథకాలు



**ఆత్మకూర్(ఎం), అక్టోబర్ 4 (మనం న్యూస్):** ఆలేరు గడ్డ పైన ముచ్చటగా మూడోసారి గులాబీ జెండా ఎగిరెయడమే లక్ష్యంగా ఆత్మకూరు ఎం మండలం సర్వేపల్లి గ్రామంలో ప్రభుత్వం చేసిన సంక్షేమ, అభివృద్ధి పథకాలను వివరిస్తూ గొంగిడి సునీతా మహేందర్ రెడ్డిని అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని కోరుతూ సర్వేపల్లి గ్రామ ఇన్చార్జి గడ్డం దశరథ గౌడ్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో గడప గడపకు ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల మహిళా విభాగం అధ్యక్షురాలు సోలిపురం అరుణ ఉపేందర్ రెడ్డి సర్వేపల్లి గ్రామ శాఖ టిఆర్ఎస్ పార్టీ శ్రేణులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## స్వామి గౌడ్ దశదినకర్మలో పాల్గొన్న మంత్రి



**వలిగొండ, నవంబర్ 4 (మనం న్యూస్):** వలిగొండ మండలం నెమలి కాల్వ గ్రామములో వంగాల స్వామి గౌడ్ దశదిన కర్మ కార్యక్రమంలో విద్యుత్ శాఖ మాత్యులు గుంటకండ్ల జగదీశ్ రెడ్డి, గౌరవ జిల్లా ప్రజా పరిషత్తు చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, స్థానిక శాసనసభ సభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి, నల్గొండ శాసనసభ సభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి టి ఎస్ టి డి సి ఎల్ చైర్మన్ పల్లె రవికుమార్, ఆలేరు మాజీ శాసనసభ సభ్యులు బూడిద బిక్షమయ్య గౌడ్, రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి, వలిగొండ మార్కెట్ కమిటీ చైర్మన్ పైళ్ల రాజ వర్ధన్ రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత



**మునుగోడు నవంబర్ 04(మనం న్యూస్):** మునుగోడు మండలంలోని పలివెల గ్రామంలో బాసరాజు కనకమ్మ ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ శనివారం రోజున అకస్మాత్తుగా మరణించారు. విషయం తెలుసుకున్న మునుగోడు మండల కాంగ్రెస్ నాయకులు వారి కుటుంబాన్ని పరామర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ తరఫున కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి 10000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు జాల వెంకన్న, చెరుపల్లి వెంకన్న, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భీమనపల్లి సైదులు, పలివెల గ్రామ శాఖ బాసరాజ్ యాదగిరి, పంతంగి గిరి, నాగరాజు, చెరుకు సత్యనారాయణ, కొండూరు మల్లికార్జున్ చిలువేరు సాయి సామల యాదగిరి, బాసర సత్తయ్య, బాసర అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించి, ఆర్థిక సాయం అందజేసిన జడ్పిటిసి ఎవి రెడ్డి





**మనం న్యూస్ నాంపల్లి:** నాంపల్లి మండలం వడ్డేపల్లి గ్రామానికి చెందిన బుషిపాక నరసింహ గత కొన్ని రోజులుగా మనస్థాపానికి గురై శుక్రవారం మృతి చెందారు. అదేవిధంగా మండలంలోని తుంగపహాడ్ గ్రామానికి చెందిన నేతళ్ల సత్తయ్య అనారోగ్య కారణంతో శనివారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న లినాంపల్లి జెడ్పిటిసి ఏవి రెడ్డి మృతుల గృహాలకు వెళ్లి మృతుల పార్థివదేహాలకు పూలమాలలతో నివాళులర్పించారు. అనంతరం మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి, మనోధైర్యం కల్పించారు. మృతుల అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం కొరకై ఇరువురు మృతుల కుటుంబాలకు చెరో రూ.10వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వారి వెంట వడ్డపల్లి సర్పంచ్ బుషిపాక లీలాశ్రీయ నాగేష్ తుంగపహాడ్ సర్పంచ్ దండిగ అలివేలు- నరసింహ,వడ్డేపల్లి మాజీ సర్పంచ్ వట్టి కోటి సుధాకర్, ఎంపీటీసీ సరిత కిరణ్ బిఆర్ఎస్ మండల నాయకులు గజ్జెల గెల్వాల్ రెడ్డి, చలమల నరేందర్ రెడ్డి వార్డు సభ్యులు జెట్టబోయిన శ్రీశైలం, చాపల యాదయ్య ,నేతళ్ళ నరేష్, నేతళ్ళ కొండలు, నరసింహ, మాజీ చైర్మన్ పుల్కరం యాదయ్య,నేతళ్ల బిక్షం,కుమార్,వడ్లకొండ వెంకటేష్, కార్యకర్తలు, స్థానికులు తదితరులు ఉన్నారు.

## నోముల భగత్ కుమార్, సమీక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరికలు



**త్రిపురారం నవంబర్ 4 మనం న్యూస్:** కంపసాగర్ గ్రామంలో బిజెపి పార్టీకి మరియు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి%ఎశ్రీఝ% నోముల భగత్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరిన 20. కుటుంబాలు, వారు పడిశన బోయిన సైదయ్య, పడిశన బోయిన వెంకటయ్య, పొదిళ్ల ప్రభాకర్, పొదిల్లా వినయ్, బొడ్డుపల్లి శివాజీ, బొడ్డుపల్లి వెంకటయ్య, అవిరెండ్ల మహేష్, ఆవిరండ్ల నాగయ్య, అవిరెండ్ల లింగయ, గోరంట్ల చంద్రయ్య, చెరుకుపల్లి వెంకన్న, మేదరి మట్టయ్య, పడిశనబోయిన నాగయ్య, అవిరేండ్ల సైదులు, పడిశనబోయిన పవన్, అవిరెండ్ల నాగరాజు (టీచర్) అవి రెండ్ల సైదులు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు మాజీ ఎంపీపీ ధూళిపాల రామచంద్రయ్య, గ్రామ సర్పంచి దాసరి అడిమయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు శీను, ప్రధాన కార్యదర్శి గుండెబోయిన శీను, ఎల్లావుల బక్కయ్య, దొరేపల్లి కొండలు పాల్గొన్నారు.

# సీనియర్ న్యాయవాది మేడమోహన్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరిక

### -కాంగ్రెస్ సీనియర్ నేత జానారెడ్డి సమక్షంలో చేరిక

**నల్గొండ నవంబర్ 4 (మనం న్యూస్)** నల్లగొండ జిల్లా కేంద్రం లో సీనియర్ న్యాయవాది, నిడమనూరు ప్రాంతానికి చెందిన సీనియర్ నాయకులు, తెలుగుదేశం పార్టీ నల్లగొండ జిల్లా లీగల్ సెల్ మాజీ అధ్యక్షులు, నల్లగొండ కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా, జిల్లా కోర్టులో పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా వ్యవహరించిన మేడ మోహన్ రెడ్డి గారు కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ శాసనసభ పక్ష మాజీ నాయకుడు, మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువా వేసి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. విద్యావంతులు, మేధావులు రాజకీయాలలో



చురుకుగా పాల్గొన వలసిన అవసరం ఉన్నదని ఈ సందర్భంగా జానా రెడ్డి వ్యాఖ్యానించారు. మేడ మోహన్ రెడ్డి సేవలు నల్లగొండ జిల్లా కేంద్రంలో మరియు నాగార్జునసాగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి ప్రయోజనం చేకూరుస్తాయని జానారెడ్డి అన్నారు. ఈరోజు పెద్ద దేవులపల్లి గ్రామంలో మాజీ శాసనసభ్యులు గుండెబోయిన రామ్మూర్తి యాదవ్ గృహంలో జరిగిన కార్యక్రమంలో న్యాయవాది, నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి పాశం నరేష్ రెడ్డి, మేడ వెంకట్ రాహుల్ రెడ్డి, న్యాయవాదులు ఉన్నం వీరయ్య, బొల్లం శ్రీనివాస్, మాడుగుల పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం వేణుగోపాల రెడ్డి తదితరులు పాల్గొన్నారు. సహచర న్యాయవాదులు, విద్యావంతులతో కలిసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేస్తానని మేడ మోహన్ రెడ్డి అన్నారు.

## ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలు రాజకీయంగా వెనక బడ్డాయి..!



**మిర్యాలగూడ నవంబర్ 04 (మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో 90 శాతం ఉన్న బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ వర్గాలు రాజకీయంగా వెనకబడ్డాయాని, రాజకీయ చైతన్యం తీసుకురావడానికి ధర్మసమాజ్ పార్టీ ఎన్నికల యుద్ధంలో నిలిచిందని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు విశారదన్ మహారాజ్ అన్నారు. శనివారం మిర్యాలగూడ లో ఎన్నికల ప్రచారంలో భాగంగా మాట్లాడారు. ఎన్నికలంటే పండుగ కాదని అట్టడుగు వర్గాలను పైకి తీసుకొచ్చేందుకు దక్కే సువర్ణ అవకాశమన్నారు. తెలంగాణ సంపద మొత్తం మూడు నాలుగు కులాల వద్ద ఉందని 90 శాతం ఉన్న బడుగు బలహీన వర్గాలు ఇంకా కూలినాలే చేసుకుని బతుకుతున్నారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ నియోజకవర్గ ఇంచార్జ్ రాజశేఖర్, మాడుగులపల్లి మండల అధ్యక్షులు నగేష్, దామరచర్ల మండలం అధ్యక్షులు సైదులు, వేములపల్లి మండల కన్వీనర్ వెంకటేశ్ ఉన్నారు.

## ఏబీవీపీ నాయకుడు మన్నెం మల్లారెడ్డి ఆశయ సాధనకు కృషి..!



**మిర్యాలగూడ నవంబర్ 04 (మనం న్యూస్):** దివంగత ఏబీవీపీ నేత మన్నెం మల్లారెడ్డి ఆశయాలను సాధించాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు రేపాల పురుషోత్తం రెడ్డి, ఏబీవీపీ నేతలు తెలిపారు. శనివారం ఏబీవీపీ ఆధ్వర్యంలో ఘనంగా మల్లారెడ్డి వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. మన్నెం మల్లారెడ్డి విద్యార్థి దశలో జాతీయవాద సిద్ధాంతం కోసం ఏబీవీపీలో చురుకైన పాత్ర పోషిస్తూ ఎందరో విద్యార్థులను గొప్ప దేశభక్తులు గా తీర్చిదిద్దిన గొప్ప జాతీయవాది అన్నారు. అటువంటి కార్యకర్తను కమ్యూనిస్టులు పొట్టన పెట్టుకోవడం మూర?పు చర్య అన్నారు. దేశం కోసం ధర్మం కోసం ప్రాణాలను కోల్పోయిన అమరుల ను ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ పూర్వ లీడర్లు చిలంచర్ల అభి, పెదమాం భరత్, మేడి నవీన్, చిత్రాల అజయ్, గౌతమ్, బొల్లేపల్లి మధు, మోహన్ రాజు, సంధేశీ రామరాజు, తంగెళ్ల అమర్ లింగరాజు, పగిడిపల్లి శ్రీకాంత్, కూరపాటి నాగేందర్ రాజు, కుంచం శివ, పందిరి మహేష్, కొమ్ము శ్రీమన్, కుంచం సాయి ఉన్నారు.

## మాటిస్తే మడమతిప్పని పార్టీ కాంగ్రెస్ పార్టీ:బీర్ల ఐలయ్య





**ఆత్మకూర్(ఎం), నవంబర్ 4 (మనం న్యూస్):** టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బీర్ల ఐలయ్య ప్రచారం ఆత్మకూరు మండల కేంద్రంలో మొదటి రోజు జరిగింది. ఉదయం రాయపల్లి గ్రామం నుండి ప్రారంభమై సర్వేపల్లి, తిమ్మాపూర్, మొరిపిరాల, కల్వపల్లి, సింగారం, మోదుగుంట, చిన్న గూడెం, కొరటికల్, ఆత్మకూరు గ్రామాల్లో ప్రచారం కొనసాగింది. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య కు గ్రామస్థులు కార్యకర్తలు, నాయకులు మహిళలు, మంగళారతులతో ఘన స్వాగతం పలికారు. ప్రతి గడపకు వెళ్తూ ఆరు గ్యారెంటీలను వివరిస్తూ, కాంగ్రెస్ పార్టీ చేయి గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కాగా మండలంలో పర్యటించిన అన్ని గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు జరిగాయి. రాజపేట మండలంలోని బిఆర్ఎస్ పార్టీకి చెందిన ముఖ్య నేతలు, ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మాజీ జెడ్పిటిసి నాగిర్తి రాజిరెడ్డి, రాజపేట మండల కేంద్ర బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ ఆడపు ఈశ్వరమ్మ శ్రీశైలం, మండల రైతు బంధు సమన్వయ అధ్యక్షుడు గౌటే లక్ష్మణ్జ్, రఘునాథపురం గ్రామ సర్పంచ్ శ్రవణ్, మాజీ సర్పంచ్ అంకతి బాలయ్య, మాజీ ఎంపీపీ పులి సత్యనారాయణ, రసూరి నర్సయ్య, వీరితోపాటు మాజీ సర్పంచ్లు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు సుమారు 400 మంది టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఏమ్మెల్యే అభ్యర్థి బీర్ల ఐలయ్య సమక్షంలో మూకుమ్మడిగా కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఈ కార్యక్రమంలో బీర్ల ఐలయ్యతో పాటు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## కుందూరి జానారెడ్డి కోమటిగూడెం గ్రామ ప్రజలు సమస్యలను పరిష్కరిస్తామని హామీ



**త్రిపురారం నవంబర్ 4 మనం న్యూస్:** కోమటిగూడెం గ్రామంలో మహిళలు ఊర్లో తాగు నీరు ఇబ్బంది ఉందని ,దుగ్గేపల్లి ప్రధాన రహదారి నుండి వ్యవసాయ భూములకు వెళ్ళి దారి సదుపాయం కల్పించాలని విన్నపించుకున్న మహిళలకు ఎన్నికలు అయిపోయిన వెంటనే వారి ఊరి సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన మాజీ మంత్రి వర్యులు శ్రీ కుందూరు జానారెడ్డి, ఎంపిటిసి అవిరెండ్ల మట్టయ్య, రంగారెడ్డి,కొండ భాస్కర్, నూకల ఉపేందర్ రెడ్డి, సీతారామరెడ్డి, జొన్నలగడ్డ రాంరెడ్డి, మధుకర్ రెడ్డి, నరసింహారెడ్డి, బుర్ర మధు, మేకల శంకర్, సైదులు మహిళలు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారం..!





**మిర్యాలగూడ నవంబర్ 04 (మనం న్యూస్) :** అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం మిర్యాలగూడ మండలం లోని జప్తిరప్పగూడెం, భల్లునాయక్ తండ, సిత్యతండ, అన్నారం, జటావత్ తండ, ధీరావత్ తండ, కొత్త సామ్యతండ, సామ్యతండ, తుంగపహాడ్, లావూడి తండ, గోగువారిగూడెం తదితర గ్రామాల్లో బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు ప్రగతి యాత్ర ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సంక్షేమ, అభివృద్ధి పథకాలను అమలు చేసిన బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి గులాబీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. అన్ని రంగాల్లో దేశంలోనే ముందు వరసలో ఉన్న ఉంచిన సీఎం కేసీఆర్, నియోజక వర్గ అభివృద్ధికి హ్యాట్రిక్ విజయం అందించాలని కోరారు. జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మండల పరిషత్ అధ్యక్షులు నూకల సరళ హనుమంతరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ధనావత్ చిట్టిబాబు నాయక్, వివిధ గ్రామాల సర్పంచ్లు, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## బి.ఆర్.యస్ పార్టీ బూత్ స్థాయి సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే నోముల భారత్ కుమార్, ఎన్నికల ఇంచార్జి, నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ కోటిరెడ్డి, ట్రైకా చైర్మన్ ఇస్లావత్ రామచంద్రనాయక్



**త్రిపురారం నవంబర్ 4 మనం న్యూస్:** నల్లగొండ జిల్లా: నాగార్జునసాగర్ నియోజకవర్గం త్రిపురారం మండలం ముకుందాపురం రేఖా పంక్షన్ హాల్ లో బి.ఆర్ యస్ త్రిపురారం మండల బూత్ స్థాయి సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన నాగార్జునసాగర్ నియోజకవర్గ బి.ఆర్.యస్ పార్టీ ఎన్నికల ఇంచార్జి, నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ యం.సి కోటిరెడ్డి నాగార్జునసాగర్ శాసన సభ్యులు, నాగార్జునసాగర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి నోముల భగత్ బి.ఆర్.యస్ పార్టీ మండల బూత్ స్థాయి సమావేశంలో సహచర ఎన్నికల ఇంచార్జి ఇస్లావత్ రామచంద్ర నాయక్,బి.ఆర్.యస్ పార్టీ నాగార్జునసాగర్ అభ్యర్థి నోముల భగత్ తో కలిసి బి.ఆర్ యస్ పార్టీ బూత్ కమిటీ సభ్యులకు దిశా నిర్దేశం చేశారు. రాబోయే ఎన్నికల్లో బి.ఆర్.యస్ పార్టీ నాగార్జునసాగర్ నియోజకవర్గ అభ్యర్థి నోముల భగత్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించి, మరోసారి రాష్ట్రంలో కేసీఆర్ ని ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కడారి అంజయ్య యాదవ్,జడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, మార్కెట్ చైర్మెన్ మర్ల చంద్రరెడ్డి, బి.ఆర్.యస్ పార్టీ మండల అధ్యక్షుడు భోనుతల నరేందర్, బి.ఆర్.యస్ పార్టీ సర్పంచ్‌లు, యం.పి.టి.సిలు,గ్రామ శాఖ అధ్యక్షులు,బూత్ కమిటీ సభ్యులు,కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## 1635 మంది బైండోవర్: ఎస్పీ




**సూర్యాపేట నవంబర్ 04 మనం ప్రతినిధి:** గత ఎన్నికల్లో నేరాలకు పాల్పడి, జిల్లా రౌడీ షీటర్లు, సస్పెక్ట్ షట్స్, వివదాలకు పాల్పడే వారు 1635 మందని గుర్తించి బైండోవర్ చేసినట్లు ఎస్పీ రాహుల్ హెగ్డే శనివారం ఒక ప్రకటనలోతెలిపారు. ఈ సందర్భంగా ఎన్నికల నియమావళి అమలులోకి వచ్చిన నాటి నుండి ఇప్పటి వరకు జిల్లా వ్యాప్తంగా చెక్ పోస్టుల నందు పోలీస్ శాఖ సీజ్ చేసిన మొత్తం విలువ రూ. 5,40 కోట్లు అని, ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో రూ. 3 కోట్లు విలువైన 42800 లీటర్ల మధ్యం సీజ్ చేశామని, గంజాయి 148 కేజీలు దీని విలువ రూ. 38 లక్షలు, ఆభరణాలు రూ. 1,20 కోట్లు, బంగారం 283 గ్రాములు, వెండి 145 కేజీలు ఉండగా, డబ్బు రూ. 2.63 కోట్లు ఉన్నాయని, ఇతర రూ. 96.75 లక్షల విలువ గల ఎలక్ట్రానిక్ వస్తువులు, వస్త్రాలు తదితరాలను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ఎన్నికల నిర్వహాణకు సంబంధించి జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో పటిష్టమైన రక్షణ చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.

## బూతు స్థాయి కమిటీలకు సరిపోని బిజెపి నాయకులు



**మేళ్లచెరువు మండలం నవంబర్ 4( మనం న్యూస్ ):-** బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి చల్లా శ్రీలత రెడ్డి మేళ్లచెరువు మండలంలో బూత్ కమిటీలను ప్రకటించడానికి కార్యకర్తల మీటింగ్ ఏర్పరిచారు ఈ మీటింగ్ లో బూత్ కమిటీలకు సరిపోయే వ్యక్తులు కూడా హాజరు కాకపోవడం ఆశ్చర్యానికి గురిచేసింది. మేళ్లచెరువు మండలం మొత్తం మీద కార్యకర్తలు, నాయకులు కలిపి కూడా వంద మంది హాజరు కాలేదు దీనిని బట్టే మేళ్లచెరువు మండలంలో బిజెపి పార్టీకి ఉన్న ఆదరణ ఎంతో ప్రజలకు అర్థమవుతుంది. ఈ కార్యక్రమంలో హుజూర్నగర్ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి చల్లా శ్రీలత రెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షుడు బొబ్బ భాగ్యరెడ్డి, మేళ్లచెరువు మండల బిజెపి అధ్యక్షులు, మండల నాయకులు పాల్గొన్నారు.

# ఉన్నత విద్య, స్వయం ఉపాధి అవకాశాలపై విద్యార్థులకు సెమినార్

**భువనగిరి, నవంబర్ 4 (మనం న్యూస్):** గాడ్స్ హార్ట్ ఫర్ ది నేషన్స్ డైరెక్టర్ పిన్నింటి స్టాన్లీ ఆధ్వర్యంలో విదేశాలలో ఉన్నత విద్య, స్వయం ఉపాధి, ఉద్యోగ అవకాశాలపై ఇండియా మిషన్ స్కూల్ లో శనివారం సెమినార్ నిర్వహించడం జరిగింది. విదేశాలలో ఉన్నత విద్య ఉద్యోగ అవకాశాలు ఎలా పొందాలో, వీసా లు పొందడానికి అనుసరించవలసిన విధానాలు అనే అంశాలమీద ముఖ్య అతిథిగా విచ్చేసిన గ్లోబల్ ఎన్ ఆర్ ఐ ఫోరమ్ కన్వీనర్ రాయదాస్ రాయ్ మంతెన హాజరై అంతర్జాతీయంగా ఉన్న అవకాశాలమీద మెళుకువలు పంచుకున్నారు. ఈ కార్యక్రమం లో సామాజికవేత్తలు పిన్నింటి సరోజనా రెడ్డి బీనా, రాజీవ్, ఇండియా మిషన్ స్కూల్ కరెస్పాండంట్ రెవరెండ్ ఎస్ జూడ, రెవరెండ్ పిన్నింటి స్వామిదాసు, జ్యూడిషరీ రిటైర్డ్ సూపరెండెంట్ మాటూరి బాలేశ్వర్, వాత్సల్య విద్యాసంస్థల చైర్మన్ దరిపల్లి ప్రవీణ్, జాన్సన్, పిన్నింటి రాయన్, క్రీడాకారులు, పాఠశాల కళాశాల విద్యార్థినీవిద్యార్థులు తదితరులు హాజరయ్యారు.



## బిఆర్ఎస్ పార్టీ సమావేశాన్ని జయప్రదం చేయాలి



**ఆత్మకూర్(ఎం), నవంబర్ 4 (మనం న్యూస్):** ఆత్మకూరు మండలంలోని పలు గ్రామాల్లో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బీసు చందర్ గౌడ్ శనివారం పర్యటించారు. ఆత్మకూరు మండల కేంద్రంలో ఆదివారం జరగబోయే సమావేశానికి వివిధ గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొనాలని సూచించారు. ఆదివారం 10 గంటలకు ఆత్మకూర్ హైస్కూల్ ప్రాంగణం నుండి పీస్ గార్డెన్స్ వరకు భారీ సంఖ్యలో బైక్ ర్యాలీ నిర్వహించబడునని, అనంతరం పీఎస్ గార్డెన్ లో జరగబోయే సమావేశానికి గొంగిడి మహేందర్ రెడ్డితో పాటు బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొనబోతున్నారని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## నామినేషన్ వేసిన దేవరకొండ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి రమావత్ రవీంద్ర కుమార్



**చింతపల్లి నవంబర్ 4(మనం న్యూస్):** దేవరకొండ శాసనసభ నియోజకవర్గ స్థానం బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా రమావత్ రవీంద్ర కుమార్ శనివారం దేవరకొండ ఆర్డీఓ కార్యాలయంలో నాయకులతో కలిసి ఎన్నికల రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలు సమర్పించారు. అయన వెంట బిఅర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గుత్తా అమిత్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

## అయ్యప్ప స్వాములకు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన నల్లమోతు సిద్ధార్థ



**దామరచర్ల నవంబర్ 04:** దామరచర్ల మండలం బాలాజీ నగర్ శ్రీ మేరమ్మతల్లి, శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ దేవాలయాల్లో NBR ఫౌండేషన్ ఛైర్మన్ నల్లమోతు సిద్ధార్థ శనివారం ఘనంగా ప్రత్యేక పూజలు చేసారు. ఈ సందర్భంగా సిద్ధార్థ మాట్లాడుతూ గ్రామాల్లోని ప్రజలంతా ఆధ్యాత్మిక భావాన్ని పెంపొందించుకోవాలని కోరారు. దామరచర్ల మండల కేంద్రంలో అయ్యప్పదీక్ష స్వాములకు NBRఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్ధార్థ అన్నదాన కార్యక్రమాన్ని శనివారం ప్రారంభించారు. అయ్యప్ప స్వాములు భక్తి శుద్ధలతో దీక్షను కొనసాగించి, ముక్తి మార్గాన్ని పొందాలని కోరారు.

## మాదిగల విశ్వరూప మహాసభ



**మునుగోడు నవంబర్ 04( మనం న్యూస్)** మునుగోడు మండల కేంద్రంలో ఎస్సీ వాడలో శనివారం రోజున మాదిగ జర్నలిస్టుల ఫోరం నల్గొండ జిల్లా అధ్యక్షుడు జీడిమెట్ల రవీందర్ ఈనెల 11న హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్ లో జరిగే మాదిగల విశ్వరూప మహాసభ జయప్రదం చేయాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు పాంప్లెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు ఈరిగి శ్రీశైల మాదిగ, ఎంఎస్పి సీనియర్ నాయకులు కొమిరె స్వామి మాదిగ, ఎమ్మార్పీఎస్ మునుగోడు మండల కన్వీనర్ గోసుకొండ చిరంజీవి మాదిగ, ఎం జె ఎఫ్ నాయకులు దుబ్బ విజయభాస్కర్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.